తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
30 జులై 2026
సంపుటి 03
సంచిక 290
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com

## కస్తూర్బా పాఠశాలలో వివాదాస్పద ఘటన

- విద్యార్థినులతో వ్యక్తిగత పనులు చేయించుకున్నారనే ఆరోపణలు
- సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన వీడియోలు
- ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ



శ్రీ సత్యసాయి, జూలై 29 శ్రీ సత్యసాయి జిల్లాలోని కదిరి నియోజకవర్గం నంబుళపూలకుంట కస్తూర్బా బాలికల పాఠశాలలో ఓ ఉపాధ్యాయురాలిపై విద్యార్థినులతో వ్యక్తిగత పనులు చేయించుకున్నారనే ఆరోపణలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. విద్యార్థినుల తో మసాజ్ చేయించుకోవడం, కాళ్లు పట్టించుకోవడం వంటి దృశ్యాలు ఉన్నట్లు చెబుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఈ ఘటనపై తీవ్ర చర్చ సాగుతోంది. వైరల్ అవుతున్న వీడియోల్లో రూపా అనే ఉపాధ్యాయురాలు విద్యార్థినులతో తన వ్యక్తిగత పనులు చేయించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తన అధికారిక సామాజిక మాధ్యమ వేదిక ద్వారా స్పందిస్తూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసింది. విద్యాసంస్థల్లో విద్యార్థుల

➤ మిగతా 2వ పేజిలో..

## ప్రాణాల మీద పంచాయితీ పాలన!



- ప్రమాదకర భవనంలోనే ప్రభుత్వ పాలన..!
- శిథిల భవనంలో కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్యాలయం..!
- పెచ్చులూడుతున్న స్లాబ్.. పెరుగుతున్న భయం..!
- ఉద్యోగులు,ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని విధులు..!
- ఎప్పుడు కూలిపోతుందోనని నిత్యం ఆందోళన..!
- అధికారుల నిర్లక్ష్యానికి శిథిల భవనమే నిదర్శనం..!
- కొత్త భవనం కోసం గ్రామస్తుల వేడుకోలు..!
- ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, మంత్రి సీతక్క వెంటనే స్పందించాలని విజ్ఞప్తి..!
- "ప్రమాదం జరిగాక పరామర్శలు కాదు... ప్రాణాలు కాపాడే చర్యలు చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ !

➤8వ పేజిలో..

## అరుదైన వృక్షానికి నామకరణం

- "క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్"గా పేరు ఖరారు
- తూర్పు కనుమల్లో కొత్త వృక్ష జాతి గుర్తింపు
- జీవ వైవిధ్యానికి మరో అరుదైన సంపద
- పరిరక్షణకు ప్రత్యేక చర్యల అవసరం



అమరావతి, జూలై 29 తిరుపతి జిల్లా తూర్పు కనుమల్లో కొత్తగా గుర్తించిన అరుదైన వృక్ష జాతికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నామకరణం చేశారు. యూఫోర్బియేసీ కుటుంబానికి చెందిన ఈ కొత్త జాతికి "క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్" అని పేరు ఖరారు చేశారు. ఉబ్బలమడుగు జలపాతం సమీపంలోని కంబకం కొండల ప్రాంతంలో ఈ మొక్క గుర్తించబడటంతో ఆ ప్రాంతానికి గుర్తింపుగా ఈ పేరును నిర్ణయించారు. ఈ అరుదైన మొక్క ఆకుల నుంచి ఆహ్లాదకరమైన సుగంధ పరిమళాలు వెదజల్లడం దీని ప్రత్యేక లక్షణంగా శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రధాన అటవీ సంరక్షణాధికారి పి.వి. చలపతిరావు తన పరిశోధనా బృందంతో కలిసి తూర్పు కనుమల్లో నిర్వహించిన విస్తృత వృక్షశాస్త్ర అధ్యయనాల్లో

➤ మిగతా 2వ పేజిలో..

## మానవ అక్రమ రవాణా ఉచ్చులో ప్రపంచం

- స్వేచ్ఛను కబళిస్తున్న అక్రమ రవాణా
- ప్రాణాలతో వ్యాపారం చేస్తున్న ముఠాలు
- మానవ అక్రమ రవాణాపై ప్రపంచ హెచ్చరిక



డెస్క్, జూలై 29 (తరంగాలు ప్రతినిధి): ప్రపంచ వ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న మానవ అక్రమ రవాణా ఇప్పుడు కొత్త రూపం దాల్చింది. ఉద్యోగాలు, విదేశీ ఉపాధి, అధిక వేతనాల పేరుతో యువతను మోసగించి ఆన్‌లైన్ మోస

➤ మిగతా 2వ పేజిలో..



## పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం

- యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- మూజువాణి ఓటుతో బిల్లు ఆమోదించిన సభ
- పేపర్ లీక్‌లపై మరింత కఠిన శిక్షలకు మార్గం సుగమం

న్యూఢిల్లీ, జూలై 29 : పరీక్షల్లో అక్రమాలను అరికట్టే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ చట్ట సవరణ బిల్లుకు లోక్‌సభ బుధవారం ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష సభ్యులు

➤ మిగతా 2వ పేజిలో..

# కబ్జా కోరల్లో ఆకేరు వాగు..!

- ఆకేరును మింగిన శ్రీ అరబిందో పాఠశాల యాజమాన్యం?
- ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్‌లో నిర్మాణాలపై తీవ్ర ఆరోపణలు
- అధికారులు మౌనం ఆక్రమణదారులకు వరమా...?
- మున్సిపాలిటీ పట్టించుకోదు... నీటిపారుదల,రెవెన్యూ శాఖలు చోద్యం చూస్తున్నాయా?
- వాగు రక్షణకు ఏర్పాటు చేసిన నిబంధనలు గాలికి.?
- ఉన్నతాధికారులు స్పందించి ఆకీరు వాగు ఎఫ్టిఎల్, బఫర్ జోన్ సరిహద్దుల రీ సర్వే చేయాలి
- అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టాలి

వాగు పరిరక్షణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని పట్టణ వాసుల డిమాండ్





వర్ధన్నపేట ప్రతినిధి, జులై 29, తరంగాలు : పట్టణానికి కీలకమైన ఆకీరు వాగు ఆక్రమణల బారిన పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పట్టణానికి జీవనాధారంగా నిలిచిన ఆకేరు వాగు అక్రమ నిర్మాణాల కోరల్లో చిక్కుకుపోయిందనే ఆరోపణలు పట్టణ కేంద్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఆకేరు వాగు ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్ ), బఫర్ జోన్ పరిధిలోనే శ్రీ అరబిందో పాఠశాల భవన నిర్మాణం,మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్ చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సహజ వనరులను కాపాడవలసిన

➤ మిగతా 2వ పేజిలో..




## పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన కవిత

- యశోద ఆస్పత్రిలో ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరా
- కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు

హైదరాబాద్, జూలై 29 : సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బుధవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డికి

➤ మిగతా 2వ పేజిలో..

## ఉగ్రరూపంలో బొగత జలపాతం



భారీ వర్షాలతో పెరిగిన వరద ఉద్ధృతి

➤ 2వ పేజిలో..

# పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన కవిత



అందుతున్న వైద్యం, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడిన కవిత, చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. వైద్య బృందం అందిస్తున్న సేవలను గురించి కూడా ఆరా తీశారు. అనంతరం ఆస్పత్రిలో ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డి భార్యతో పాటు ఇతర కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెబుతూ, ఆయన త్వరగా కోలుకుంటారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, తనతో కలిసి ఉద్యమంలో పనిచేసిన సహచరుడు పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా పూర్తిగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆయన త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల మధ్యకు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఆయనను పరామర్శించి కుటుంబ సభ్యులకు కవిత భరోసా కల్పించారు. ప్రస్తుతం ఆయనకు యశోద ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది.

## ఉగ్రరూపంలో బొగత జలపాతం

- **భారీ వర్షాలతో పెరిగిన వరద ఉద్ధృతి**
- **పర్యాటకుల ప్రవేశంపై తాత్కాలిక నిషేధం**
- **అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక**
- **భద్రతా చర్యలు ముమ్మరం**

ములుగు, జూలై 29 : వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ ఉత్తర జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రసిద్ధ బొగత జలపాతం ఉగ్రరూపం దాల్చింది. ఎగువ అటవీ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరడంతో జలపాతం ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గత పది గంటలుగా అటవీ ప్రాంతంలో కురుస్తున్న నిరంతర వర్షాలతో జలపాతంలో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. భారీ వరద ప్రవాహంతో జలపాతం పరిసర ప్రాంతాలు ప్రమాదకరంగా మారడంతో పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి వద్ద ఉన్న బొగత జలపాతం సందర్శనను అటవీ శాఖ అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు పర్యాటకులను అనుమతించబోమని స్పష్టం చేశారు. వరద ఉద్ధృతి కారణంగా రాళ్లు జారిపడే ప్రమాదం ఉండటంతో పాటు నీటి ప్రవాహం అకస్మాత్తుగా మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఎవరూ జలపాతం వద్దకు వెళ్లే ప్రయత్నం చేయవద్దని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా జలపాతం పరిసర ప్రాంతాల్లో పోలీసులు, అటవీ శాఖ అధికారులు భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వరద ఉద్ధృతి తగ్గి పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకున్న తర్వాత మాత్రమే పర్యాటకులను అనుమతించే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు. అప్పటి వరకు ప్రజలు, పర్యాటకులు అధికారుల సూచనలను పాటిస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## కస్తూర్బా పాఠశాలలో వివాదాస్పద ఘటన

గౌరవం, భద్రతకు భంగం కలిగించే ఘటనలను ఉపేక్షించరాదని పేర్కొంది. ఈ ఘటనను ప్రస్తావిస్తూ విద్యాశాఖ పనితీరుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నలు లేవనెత్తింది. రెండేళ్లలో విద్యా వ్యవస్థలో ఇదే మార్పా అంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను ఉద్దేశించి విమర్శలు చేసింది. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. మరోవైపు ఈ వీడియోలు విస్తృతంగా ప్రచారం కావడంతో స్థానికంగా కూడా చర్చ మొదలైంది. అయితే వీడియోల ప్రామాణికత, అందులోని ఆరోపణలపై సంబంధిత అధికారుల నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చిన తర్వాతే వాస్తవ పరిస్థితిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. విద్యాసంస్థల్లో విద్యార్థుల హక్కులు, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ఆరోపణలు వెలుగులోకి వచ్చినప్పుడు తక్షణమే విచారణ చేపట్టి నిజానిజాలు నిర్ధారించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. అయితే వైరల్ అవుతున్న వీడియోలు, ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలపై అధికారిక విచారణ పూర్తయిన అనంతరం మాత్రమే పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శిని సత్కరించిన డా. వన్నాల వెంకట రమణ



హైదరాబాద్, జూలై 29: గురు పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీని రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారికి వినాయకుడి ప్రతిమను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ తివారీ వరంగల్ జిల్లాలో కొనసాగుతున్న సర్ ప్రక్రియ అమలుపై డా. వన్నాల వెంకట రమణను అడిగి వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో ఆ ప్రక్రియ జరుగుతున్న తీరు, చేపడుతున్న చర్యల గురించి వెంకట రమణ వివరించారు.

# కబ్జా కోరల్లో ఆకేరు వాగు..!

సంబంధిత శాఖలు స్పందించకపోవడంతో ఆకేరు వాగు భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములు,చెరువులు, వాగులను పరిరక్షించాల్సిన శాఖలే నిర్లక్ష్యం వహిస్తే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎలా పడుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..?



వాగు పరిరక్షణకు ఉద్దేశించిన చట్టాలను పూర్తిగా విస్మరించి నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దీనివల్ల భవిష్యత్తులో వరదల సమయంలో భారీ ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆకేరు వాగు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులు ఎలా లభించాయి...?



సంబంధిత శాఖలు ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదు...?

వాగు ఆక్రమణలపై పూర్తి స్థాయి విచారణ ఎప్పుడు..?

సహజ వనరులను కాపాడే బాధ్యత ఎవరిదని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### పట్టించుకోని మున్సిపాలిటీ... మౌనంగా నీటిపారుదల, రెవెన్యూ శాఖలు

వాగు పరిరక్షణ బాధ్యత కలిగిన మున్సిపాలిటీ, నీటిపారుదల,రెవెన్యూ శాఖలు ఈ వ్యవహారంపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### "రక్షకులే భక్షకులా?"

ప్రభుత్వ ఆస్తులను, సహజ వనరులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు తమ విధులను విస్మరిస్తే ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "రక్షకులే భక్షకులుగా మారారా?" అంటూ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

### రీ-సర్వే చేయాలని డిమాండ్

జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని ఆకేరు వాగు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ సరిహద్దులను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రీ-సర్వే చేయించాలని, అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు తేలితే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# అరుదైన వృక్షానికి నామకరణం



ఈ కొత్త జాతిని గుర్తించారు. శాస్త్రీయ పరిశోధనల ద్వారా ఇది ఇప్పటికే ఉన్న సమీప సంబంధిత జాతుల కంటే భిన్నమైన లక్షణాలు కలిగి ఉందని నిర్ధారించారు. పరిశోధనల్లో ఈ మొక్క నిర్మాణం, పుష్పించే విధానం, పునరుత్పత్తి లక్షణాలు ఇతర క్రోటన్ జాతులతో పోలిస్తే ప్రత్యేకంగా ఉన్నట్లు వెల్లడైంది. ముఖ్యంగా క్రోటన్ అరోమాటికస్ జాతితో పోల్చినప్పుడు దీనికి ప్రత్యేకమైన శాస్త్రీయ లక్షణాలు ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. ఈ ఆవిష్కరణ తూర్పు కనుమల్లోని జీవ వైవిధ్య సంపదను మరోసారి ప్రపంచానికి పరిచయం చేసినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అత్యంత పరిమిత ప్రాంతంలో మాత్రమే ఈ మొక్క కనిపిస్తుండటం ఆందోళన కలిగించే అంశమని పరిశోధకులు తెలిపారు. సహజ ఆవాసాలు క్రమంగా తగ్గిపోతుండటంతో ఈ జాతి అంతరించిపోయే ప్రమాదంలో ఉందని హెచ్చరించారు. అందువల్ల ఈ అరుదైన వృక్ష జాతిని సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. తూర్పు కనుమల్లో మరిన్ని అరుదైన వృక్ష, జంతు జాతులు ఉండే అవకాశముందని, అందుకోసం మరింత లోతైన శాస్త్రీయ పరిశోధనలు కొనసాగించాల్సిన అవసరం ఉందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. జీవ వైవిధ్య పరిరక్షణలో శాస్త్రీయ పరిశోధనలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కొత్త వృక్ష జాతి ఆవిష్కరణ రాష్ట్ర సహజ వారసత్వ సంపదకు మరో అరుదైన గుర్తింపుగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. జీవ వైవిధ్య పరిరక్షణ, అటవీ సంపద సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. అరుదైన వృక్ష జాతులను గుర్తించడం, సంరక్షించడం ద్వారా భావితరాలకు ప్రకృతి సంపదను అందించాలనే లక్ష్యంతో అటవీ శాఖ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

# మానవ అక్రమ రవాణా ఉచ్చులో ప్రపంచం

కేంద్రాల్లో బలవంతంగా పనిచేయిస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జూలై 30న నిర్వహించే మానవ అక్రమ రవాణా వ్యతిరేక ప్రపంచ దినోత్సవానికి ఈ ఏడాది "ఆన్‌లైన్ మోసాల వెనుక చిక్కుకున్న జీవితాలు" అనే అంశాన్ని ప్రధాన సందేశంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. మోసపూరిత ఉద్యోగ ప్రకటనల ద్వారా వేలాది మంది అంతర్జాతీయ నేర ముఠాల బారిన పడుతున్నారని హెచ్చరించింది. ప్రపంచంలోని అనేక దేశాల్లో యువతకు అధిక జీతాలు, సాంకేతిక ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు కల్పిస్తామని చెప్పి తీసుకెళ్లిన తర్వాత వారిని నిర్బంధించి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడేలా బలవంతం చేస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. నిరాకరిస్తే శారీరక హింస, బెదిరింపులు, నిర్బంధం వంటి అమానుష చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొంది. ఈ నేరాల వెనుక అంతర్జాతీయ వ్యవస్థీకృత నేర ముఠాలు, సైబర్ నేరాలు, నల్లధన చలామణి పరస్పరం అనుసంధానమై ఉన్నాయని వెల్లడించింది.

మానవ అక్రమ రవాణా ఇప్పుడు కేవలం లైంగిక దోపిడీ లేదా బలవంతపు శ్రమకే పరిమితం కావడం లేదు. డిజిటల్ యుగంలో నేరగాళ్లు సామాజిక మాధ్యమాలు, నకిలీ ఉద్యోగ వెబ్‌సైట్లు, సందేశాల వేదికలు, తప్పుడు నియామక సంస్థలను వినియోగించి బాధితులను వలలో వేసుకుంటున్నారు. ఉద్యోగం కోసం దరఖాస్తు చేసిన అభ్యర్థుల వ్యక్తిగత వివరాలను సేకరించి వారిని విదేశాలకు రప్పించి, అక్కడ అక్రమ మోస కేంద్రాల్లో బంధించి సైబర్ మోసాలకు ఉపయోగిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కూడా ఈ ఏడాది సందేశంలో బలవంతపు ఆన్‌లైన్ మోస కేంద్రాలు మానవ అక్రమ రవాణాలో అత్యంత వేగంగా పెరుగుతున్న రూపంగా మారాయని హెచ్చరించారు. కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతికతలను కూడా నేరగాళ్లు తమ కార్యకలాపాలకు వినియోగిస్తున్నారని, ఈ పరిస్థితిని ఎదుర్కోవాలంటే ప్రపంచ దేశాలు సమాచార భాగస్వామ్యం, చట్ట అమలు సంస్థల సమన్వయం, ఆర్థిక నేరాల నియంత్రణలో మరింత బలంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

భారత్‌లో కూడా ఉద్యోగాల పేరుతో విదేశాలకు వెళ్లే యువత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన నియామక సంస్థల ద్వారానే విదేశీ ఉద్యోగాలకు వెళ్లడం, ఒప్పంద పత్రాలను పూర్తిగా పరిశీలించడం, కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం అందించడం, గుర్తింపు లేని వ్యక్తులు లేదా సంస్థల ఆఫర్లను నమ్మకపోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా మధ్య సంబంధం పెరుగుతున్న నేపథ్యంలో డిజిటల్ అవగాహన కూడా అత్యంత అవసరమని చెబుతున్నారు. మానవ అక్రమ రవాణా అనేది మానవ హక్కులపై జరిగే అత్యంత దారుణమైన దాడుల్లో ఒకటి. దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వాలు, దర్యాప్తు సంస్థలు, న్యాయవ్యవస్థ, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉంది. అనుమానాస్పద నియామకాలు, అక్రమ తరలింపులు, మోసపూరిత ఉద్యోగ ప్రకటనలపై వెంటనే అధికారులకు సమాచారం అందించడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక ప్రపంచ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, మానవ గౌరవాన్ని కాపాడే సమాజ నిర్మాణానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిస్తోంది.

## పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం

"మాకు న్యాయం కావాలి" అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేసినప్పటికీ, మూజువాణి ఓటుతో బిల్లును సభ ఆమోదించింది. బిల్లును ఉభయసభల సంయుక్త కమిటీకి పంపాలని కొందరు సభ్యులు చేసిన డిమాండ్లు, వారు ప్రతిపాదించిన సవరణలను స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించినట్లు ప్రకటించారు. అనంతరం సభను గురువారానికి వాయిదా వేశారు. బిల్లుపై జరిగిన చర్చకు కేంద్ర ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సమాధానమిచ్చారు. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునేలా చట్టంలో సవరణలు తీసుకొచ్చామని ఆయన తెలిపారు. పరీక్షా వ్యవస్థలో పారదర్శకతను కాపాడటం, విద్యార్థుల భవిష్యత్తును రక్షించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు.

చర్చ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ దేశంలో 152 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయని చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని జితేంద్ర సింగ్ అన్నారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సభా సంప్రదాయాలకు విరుద్ధమైన, అప్రజాస్వామిక పదజాలాన్ని ఉపయోగించారని విమర్శించారు. పార్లమెంటరీ నిబంధనలను గౌరవిస్తూ చర్చ జరగాల్సిన సమయంలో రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇవ్వడం బాధాకరమని వ్యాఖ్యానించారు. కాల్పుల ఆదేశాలపై ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను కూడా జితేంద్ర సింగ్ ఖండించారు. కాల్పులకు ఆదేశాలు ఇచ్చేది మంత్రి కాదని, మేజిస్ట్రేట్ మాత్రమే అలాంటి నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. అసలు కాల్పులు జరగలేదని, బాష్పవాయువు మాత్రమే ప్రయోగించారని చెప్పారు. అలాగే కేంద్ర హోంమంత్రి విదేశాల్లో ఉన్నారన్న ఆరోపణలను కూడా ఆయన తోసిపుచ్చారు. చట్ట సవరణల ప్రకారం పరీక్షల్లో అక్రమాలకు పాల్పడిన వారికి కనీసం ఐదేళ్ల నుంచి గరిష్ఠంగా పదేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది. జరిమానాను రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షలకు పెంచాలని ప్రతిపాదించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొనే సేవల సంస్థలకు విధించే జరిమానాను రూ.1 కోటి నుంచి రూ.5 కోట్లకు పెంచడంతో పాటు, వాటిపై నిషేధాన్ని నాలుగేళ్ల నుంచి ఎనిమిదేళ్ల వరకు పొడిగించే నిబంధనను చేర్చారు. వ్యవస్థీకృత పరీక్షా కుంభకోణాల్లో పాల్గొన్న సంస్థల డైరెక్టర్లు, ఉన్నతాధికారులకు కనీసం ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 కోట్ల వరకు జరిమానా విధించేలా బిల్లులో నిబంధనలు ఉన్నాయి. పెద్ద ఎత్తున జరిగే పరీక్షా కుంభకోణాలకు కనీస శిక్షను ఏడేళ్లకు, కనీస జరిమానాను రూ.10 కోట్లకు పెంచే ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. అలాగే పరీక్షా అక్రమాల దర్యాప్తు కోసం ప్రత్యేక కార్యాచరణ బృందాన్ని ఏర్పాటు చేసి, రెండు నెలల్లోపు దర్యాప్తు పూర్తి చేసే విధంగా బిల్లులో నిబంధనలు చేర్చారు.

THARANGALU DAILY NEWS
గురువారం, 30 జూలై, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## జీవరాశుల మనుగడకు చెట్లే మూలం

- భూగోళంపై నివసించే జీవరాశుల మనుగడకు చెట్లే మూలం
- సర్పంచ్ అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి



**జఫర్గడ్ ప్రతినిధి, జులై 29,(తరంగాలు ):**మండలంలోని తమ్మడపల్లి-జీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పాలక మండలి బుధవారంవిద్యార్థులు,ఉపాధ్యాయులతో కలసి పెద్ద ఎత్తునమొక్కలు నాటడం జరిగింది.అనంతరం ఇంచార్జ హెచ్ ఎం మాధవ్ అధ్యతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుచూ భూగోళంపై 33 శాతం చెట్లు లేకపోవడం వల్లనే పర్యావరణంలో విపరీత పరిణామాలు చోటుచేసుకున్నాయన్నారు. ప్రస్తుత వర్షాకాలం సైతం ఎండాకాలంను తలపిస్తుందని తెలిపారు.మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ , వార్డ్ సభ్యులు,ఉపాధ్యాయులు ఆరోగ్యరెడ్డి,సంపత్ కుమార్ , కళ్యాణీ,రవీందర్ రెడ్డి, ఉమా మహేశ్వరి,శ్రీధర్ ,రజిత పాల్గొన్నారు

## బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**జఫర్గడ్ ప్రతినిధి 29,(తరంగాలు):**మండలం లోని ఉప్పుగల్లు గ్రామంలో బుధవారం రోజున హన్మకొండలోని లక్ష్మీనరసింహ హాస్పిటల్ అవినాష్ వారు డాక్టర్ సంధ్యారాణి సహకారంతో మహిళల కోసం ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.డాక్టర్ తేజస్విని, డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ పిల్లలు లేని వారికి పరీక్షలు చేసి మందులు పంపించడం జరిగింది. ఉప్పుగల్లు గ్రామ సర్పంచ్ కొడారి సాంబరాజు , ఉప సర్పంచ్ యాట మధు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండి పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరినారు. అలాగే ఈ యొక్క ఆరోగ్య శిబిరానికి ప్రత్యేక శ్రద్ధ వహించిన బాలవికాస స్వచ్ఛంద సంస్థకు, డాక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి సంవత్సరం బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరడం అయినది. ఈ కార్యక్రమంలో బాలవికాస సంస్థ కోఆర్డినేటర్స్ ఏ రజిత, పి కల్పన, గోలి కవిత, బీడీమ్ పి సంపత్ రెడ్డి,గ్రామ వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గోపాలమిత్ర కుటుంబానికి తోటి గోపాల మిత్రుల ఆర్థిక సహాయం



**జులై 29,(తరంగాలు): పాలకుర్తి మండలంలో**
గోపాల మిత్రులుగా విధులు నిర్వహిస్తున్న శాతపురం గ్రామానికి చెందిన రాగిరి సమ్మయ్య ధర్మపత్ని రాగిరి అనిత విద్యుత్ షాక్ తో మృతి చెందిన విషయం తెలుసుకున్న తోటి గోపాల మిత్రులు సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించి పిల్లల భవిష్యత్తు కోసమని వరంగల్ ఏరియా గోపాల మిత్రుల సూపర్వైజర్ రాజేశ్వరరావు పరిధిలోనే 24 మంది గోపాల మిత్రులు 28 28,000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, రమేష్ జి రాజు, వీ రాజు,ఏం సంపత్ సిహెచ్ నాగేష్,ఎస్ గోపాల్,జి రాజేష్,ఎన్ బిక్షపతి బి,మధు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి: కలెక్టర్ అంకిత్






- 42 బ్లాక్ స్పాట్లలో భద్రతా పనులు నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ జూలై 29**
ఖమ్మం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశంలో 42 బ్లాక్ స్పాట్లలో భద్రతా చర్యలను వచ్చే నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. రహదారులపై పశువుల సంచారం, అతివేగం, హెల్మెట్, సీటుబెల్ట్ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని, గుంతలు పూడ్చివేయడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, గోల్డెన్ అవర్లో వైద్య సేవలు అందేలా ఆసుపత్రుల మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. జనవరి నుంచి ఇప్పటివరకు జిల్లాలో 289 రోడ్డు ప్రమాద కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణలో అలసత్వం వద్దు: డీఎంహెచ్‌వో డాక్టర్ తుకారం రాథోడ్

- వైద్యాధికారులతో జూమ్ సమీక్ష.. హాస్టళ్ల తనిఖీలు, రేబిస్ మందుల అందుబాటు, ఆరోగ్య కార్యక్రమాలపై కీలక ఆదేశాలు



**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ జూలై 29**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఒ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ సూచించారు. బుధవారం వైద్యాధికారులతో నిర్వహించిన జూమ్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంచడం, నోడల్ అధికారుల నియామకం, హాస్టళ్లను ప్రతి రెండు వారాలకు ఒకసారి తనిఖీ చేసి ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, గ్రామాల్లో జ్వరాలు, విరేచనాలు తదితర లక్షణాలను వెంటనే గుర్తించి వైద్య సేవలు అందించడం వంటి అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఆరోగ్య కార్యక్రమాలను లక్ష్యాల మేరకు అమలు చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 36 గంటలు అప్రమత్తమే.. భారీ వర్షాలపై కలెక్టర్ అంకిత్ హై అలర్ట్



**భద్రాద్రి బ్యూరో తరంగాలు న్యూస్ జూలై 29**
అధికారులు కార్యస్థానాల్లోనే ఉండాలి.. ముంపు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలిషార్ట్ వార్త:రానున్న 36 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, అన్ని శాఖల అధికారులు కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, నదులు, వాగులు, కాలువలు దాటే ప్రయత్నాలు చేయవద్దని ప్రజలకు సూచించారు. సురక్షిత తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధుల నివారణ, రైతులకు అవగాహన, ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలు, గర్భిణీల తరలింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

## ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా గొల్లగూడ రిజర్వ్ ఫారెస్ట్



**నల్గొండ, జులై 29 తరంగాలు :**
ఈరోజు ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా, శ్రీ ఎస్. రాజశేఖర్, ఐఎఫ్ఎస్ , జిల్లా అటవీ అధికారి, నల్గొండ నల్గొండ రేంజ్ పరిధిలోని గొల్లగూడ రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్ వద్ద పులుల సంరక్షణ మరియు వన్యప్రాణుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ప్రజా అవగాహన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీలో అటవీ శాఖ మినిస్టరియల్ స్టాఫ్ మరియు ఎగ్జిక్యూటివ్ స్టాఫ్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పులుల సంరక్షణ, అటవీ పర్యావరణ వ్యవస్థల పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు, భావితరాల కోసం ప్రకృతి సంపదను కాపాడాల్సిన సామూహిక బాధ్యతపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించబడింది.

## దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనం బీజేపీ

- రాహుల్ గాంధీపై పొంగులేటి సుధాకర్ రెడ్డి వ్యాఖ్యలు
- ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే బురదజల్లే ప్రయత్నం
- డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం జిల్లా బ్యూరో, జులై 29,తరంగాలు: జంతర్ మంతర్ వేదికగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చేసిన విమర్శలు వారి రాజకీయ దివాళాకోరుతనానికి, ప్రజా సమస్యలపై సమాధానం చెప్పలేని అసమర్థతకు నిదర్శనమని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భావి భారత పౌరులైన విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటమాడుతూ,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక వ్యక్తిగత విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల ఆత్మహత్యలు, ఆర్థిక అసమానతలు, మహిళల భద్రత వంటి కీలక అంశాలపై ప్రజలు సమాధానం కోరుతుంటే, వాటిని పక్కనబెట్టి రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని చౌకబారు రాజకీయాలు చేయడం బీజేపీ వైఫల్యాన్ని బయటపెడుతోందన్నారు. అబద్ధాలను పదేపదే ప్రచారం చేస్తే అవే నిజాలవుతాయని బీజేపీ భ్రమపడుతోందని విమర్శించారు. రాహుల్ గాంధీ దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం నిరంతరం గొంతెత్తుతున్న నాయకుడని, ఆయన లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వ్యక్తిగత దాడులకు దిగడం అధికార పార్టీ బలహీనతకు నిదర్శనమన్నారు. విమర్శలకు బదులు వాస్తవాలతో సమాధానం చెప్పే సంస్కృతి బీజేపీకి లేదని ఎద్దేవా చేశారు.జంతర్ మంతర్‌లో జరిగిన కార్యక్రమాన్ని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఎంత చేసినా సత్యాన్ని దాచలేరన్నారు. ప్రజల అసలు సమస్యలపై చర్చించకుండా ప్రతిపక్షంపై బురదజల్లడం ద్వారా తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ప్రజల తీర్పు అన్నింటికంటే గొప్పదని, అహంకారం, అసత్య ప్రచారం, వ్యక్తిగత దూషణలతో రాజకీయాలు చేసే వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని నూతి సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి రాజ్యాంగ పరిరక్షణ, ప్రజా సంక్షేమం కోసం తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు.

## ప్రహరీ గోడ కూలిపోయి తీవ్ర నష్టం

**కూలీలు లేకపోవడంతో తప్పిన ప్రమాదం**





**నల్గొండ,జులై 29 తరంగాలు :**
తిప్పర్తి,మండలంలోని అనిశెట్టి దుప్పలపల్లి గ్రామంలో ఈదురు గాలులకు సాయి వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ మిల్లు ప్రహరీ గోడ కూలిపోయింది. ఆ సమయంలో కూలీలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రహరీ గోడ కూలిపోవడంతో సుమారు రూ. 5 లక్షలు నష్టపోయినట్లు మిల్లు యజమాని రేపాల భద్రాద్రి రాములు తెలిపారు. ఇదే విషయమై తహసిల్దార్ రామకృష్ణకు విషయం తెలిపినట్లు ఆయన వివరించారు.

## బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఎన్నికైన ఉదయ్ నాగరాజుకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సత్కారం

- మన తెలంగాణ బిడ్డ కావడం పట్ల హర్షం
- భారత్--యూకే సంబంధాల బలోపేతంలో సేవలు కీలకమని ప్రశంస




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** మన తెలంగాణ లోని కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ ప్రవాస భారతీయుడు, తొలిసారిగా బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఎన్నికైన ఉదయ్ నాగరాజుకు న్యూఢిల్లీలో బుధవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, తెలంగాణకు చెందిన పలువురు ఎంపీలతో కలిసి హాజరై.. శాలువతో సత్కరించారు. యూకే లో స్థానిక రాజకీయాల్లో క్షేత్రస్థాయి నుంచి ఎదిగి హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ఎన్నిక కావడం అభినందనీయమని కొనియాడారు. భారత్--యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య వివిధ రంగాల్లో సంబంధాల బలోపేతానికి ఉదయ్ నాగరాజు కృషి చేశారని, భవిష్యత్ లో మరింత సహకారం అందాలని ఆకాంక్షించారు.

## వేముల వెంకటాద్రి రెడ్డి పార్థివదేహానికి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నివాళులు



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జులై. 29, తరంగాలు**:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజ్ కేసముద్రం 7వ వార్డుకు చెందిన వేముల వెంకటాద్రి రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు బుధవారం వెంకటాద్రి రెడ్డి పార్థివదేహ సందర్శన చేశారు.?ఈ సందర్భంగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనుకుల రాంబాబు, వల్లందస్ రవి, రామ్ రెడ్డిలతో పాటు పలువురు స్థానికులు, నాయకులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి కౌన్సిలర్ రావుల వినయ్ రెడ్డి ఆర్థిక సహాయం



**ఒసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జులై.29, తరంగాలు**:కేసముద్రం విలేజ్‌కు చెందిన పసందుల చంద్రయ్య ఇటీవల మృతి చెందడంతో, ఆయన కుటుంబం తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న 7 వ వార్డు కౌన్సిలర్ రావుల వినయ్ రెడ్డి,బుధవారం చంద్రయ్య నివాసానికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.?అనంతరం మృతుడి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారి తక్షణ ఖర్చుల నిమిత్తం రూ. 5,000/- (ఐదు వేల రూపాయల) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చంద్రయ్య మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని కౌన్సిలర్ వినయ్ రెడ్డి హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు మరియు మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి జూలై 29 తరంగాలు**

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల నూతన గ్రామపంచాయతీ భవనాన్ని బోనగిరి శాసనసభ్యులు కుమార్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలన గ్రామాల అభివృద్ధిలో ముందు ఉంటూ రోడ్లు మరియు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తుందని ప్రజా పాలనతోనే అభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాలు పట్టణాల అభివృద్ధి మరియు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనకంటి కలమ్మ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం,వార్డు సభ్యులు,సిబ్బంది, నాయకులు కొత్త వెంకటేశం,నరసింహ, జంగయ్య,రాములు, చంద్రయ్య,నాగయ్య బిచ్చం,ఐలయ్య,నచ్చగిరి, నరేష్,కుమార్,స్వామి, నవీన్,పద్మయ, మహిళలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## శివన్న గూడెం రిజర్వాయర్లో ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం

## బాధితులకు చర్యలు తీసుకుంటాం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్గొండ, జులై 29 తరంగాలు :** శివన్న గూడెం రిజర్వాయర్ లో ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం బాధితులకు ప్రభుత్వం తరఫున సహాయం అందించేందుకు చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం అయన మర్రిగూడ మండలం, శివన్న గూడెం రిజర్వాయర్ లో ముంపునకు గురై శివన్న గూడెం రిజర్వాయర్ సమీపంలోని ముంపు బాధితులు స్వంతంగా నిర్మించుకున్న గృహాలను పరిశీలించారు. రిజర్వాయర్ ముంపుకు గురైన కుటుంబాలకు ప్రభుత్వం చింతపల్లి వద్ద ఇళ్ల స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే.అయితే 54 మంది ముంపు బాధితులు మాత్రం శివన్న గూడెం వద్ద ఒక ప్రైవేట్ వెంచర్ లో వారి సొంత నిధులతో ఇండ్లు నిర్మించుకొన్నారు.రిజర్వాయర్ ముంపుకు 287 కుటుంబాలు గురికాగా, అందులో 54 మంది స్వంత గృహాలు నిర్మించుకొన్నారని, అధికారులు కలెక్టర్ కు తెలిపారు. చింతపల్లి వద్ద ఇంకా 32 మందికి ప్రభుత్వ ప్లాట్స్ రావాల్సి ఉందని ,అయితే చింత పల్లి వద్ద కేటాయించిన ప్లాట్స్ కి నంబర్ల కేటాయింపు, స్థలాలను భౌతికంగా అప్పగించడంలో ఆలస్యం వల్ల ప్రైవేట్ వెంచర్ లో గృహాలు నిర్మించుకున్నామని ,అందువల్ల తమకు ఇందిరమ్మ గృహాలకు ఇచ్చే మొత్తం 5 లక్షల రూపాయలను ఇవ్వాలని, అలాగే ఆర్ అండ్ ఆర్ సమస్యలను తీర్చాలని,ప్లాట్స్ కు సంబంధించి కోర్టులో పెండింగ్ లో ఉన్న భూమి వివాదం తీర్చాలని, నిర్మించుకొన్న గృహా సముదాయంలో రోడ్లు, టాయిలెట్లతోపాటు, గ్రామానికి బస్సు సౌకర్యం,పబ్లిక్ టాయిలెట్, దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.. ముంపు బాధితుల సమస్యలన్నీ విన్న తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శివన్నగూడెం రిజర్వాయర్ కింద భూములు కోల్పోయిన రైతులు ఇప్పటివరకు ఎంతవరకు చెల్లింపులు చేయడం జరిగిందో అలాగే ఇంకా ఎంత చెల్లించాల్సి ఉన్న వివరాలన్నీ తెలుసుకోవడం జరుగుతుందని, అలాగే ఇటీవలే వచ్చిన కోర్టు ఉత్తర్వుల ప్రకారం వివాదానికి సంబంధించిన భూమి విషయాన్ని 10, 15 రోజుల్లో అవార్డు పూర్తి చేసి తక్కిన వారికి ప్లాట్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ,అలాగే గ్రామస్తుల సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. దేవరకొండ ఆర్ డి ఓ శ్రీదేవి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ యాదగిరి, మండల అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు. జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ నల్గొండ.

## నామ తల్లిదండ్రుల స్మృతి వనాన్ని సందర్శించిన లెఫ్టినెంట్ గవర్నర్



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** జమ్మూ,కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం ఖమ్మం పర్యటన లో భాగంగా రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలో ఉన్న నామ ముత్తయ్య--వరమ్మ స్మృతివనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తల్లిదండ్రులు నామ ముత్తయ్య, వరమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని సందర్శించి, నామ ముత్తయ్య--వరమ్మ జీవిత విశేషాలు, సమాజానికి అందించిన సేవల గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు.అక్కడ ప్రదర్శించిన అరుదైన చిత్రాలను పరిశీలించారు. ఆ గ్యాలరీ ఫోటోల విశేషాలను నామ సోదరుడు సీతయ్య వివరించారు.స్మృతివనంలో ఏర్పాటు చేసిన మొక్కలను, పరిసరాలను పరిశీలించి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. అనంతరం అక్కడ నుంచి హైదరాబాద్ పయనమయ్యారు. కాన్‌రాయ్ స్కూల్ విద్యార్థుల క్రమశిక్షణపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రశంసలు,ఖమ్మంలో విద్యా, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న గవర్నర్ మనోజ్ సిన్హా ఖమ్మం నగరంలోని కార్పొరేషన్ పరిధి వెలుగుమట్లలో ఉన్న కాన్‌రాయ్ స్కూల్‌ను జమ్మూ ఽ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం సందర్శించారు. గవర్నర్ రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కేరళ నుంచి ప్రత్యేకంగా వచ్చిన బ్యాండ్ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభంతో గవర్నర్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఏకశిల గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎఫ్‌ఎం పోడ్‌కాస్ట్ స్టూడియోను గవర్నర్ ప్రారంభించారు. అనంతరం స్కూల్ న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరించి, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఇన్వెస్టిచర్ సెరిమనీ (విద్యార్థి నాయకత్వ బాధ్యతల ప్రదానోత్సవం)లో భాగంగా విద్యార్థులకు బ్యాడ్జీలను అందజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలు నాగబత్తిన భాస్కర్, పెసర ప్రభాకర్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ, ప్రతి శనివారం నిర్వహిస్తున్న "నో బ్యాగ్ డే" కార్యక్రమాన్ని అభినందించారు.విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభ తనను ఎంతో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తన నాయనమ్మ నామ వరమ్మ పేరు మీద, లాభాపేక్ష లేకుండా చిన్న వయస్సులోనే విద్యాసంస్థను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో శిఖరాలను అధిరోహించాలని, చదువు ప్రాముఖ్యతను గుర్తించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం స్కూల్ ఆవరణలో వేప మొక్కను నాటారు.తదుపరి ఎన్ఎస్‌పీ కాలనీలో నూతనంగా నిర్మించిన శివాలయానికి చేరుకుని శివుని అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఖమ్మం రూరల్ మండలంలోని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తల్లిదండ్రులు ముత్తయ్య--వరమ్మల స్మృతి వనాన్ని సందర్శించి వారి విగ్రహాలకు నివాళులర్పించారు. వారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని పరిశీలించారు. ఈ సందర్భంగా నామ ముత్తయ్య--వరమ్మ జీవిత విశేషాలు, సమాజానికి వారు అందించిన సేవల గురించి నామ సోదరుడు సీతయ్య గవర్నర్‌కు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ మధు, స్కూల్ సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు,నామ శ్రేయోభిలాషులు, డాక్టర్లు,లాయర్లు, ఛాంబర్ అఫ్ కామర్స్ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఈ దేశంలోని యువత,విద్యార్థులపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దమనకాండను ప్రతిఘటించాలి

### ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ పిలుపు




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : జిల్లాలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ అధ్యక్షతన జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు, 20 మండలాల్లో గ్రామస్థాయి నుంచి యువజన కాంగ్రెస్ కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి,పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్ఠం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సందర్భంగా వేజండ్ల సాయికుమార్ మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఇప్పటివరకు ముందుండి పోరాడారని, ఇదే పోరాట స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు.దేశంలోని యువత,విద్యార్థుల గొంతును అణిచివేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న చర్యలను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత లేవనెత్తుతున్న సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని,ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని కోరారు.అదేవిధంగా,విద్యార్థి-యువజన ఉద్యమాలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణలోకి తీసుకుని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేకపోతే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని వేజండ్ల సాయికుమార్ హెచ్చరించారు. యువత సమస్యల పరిష్కారం కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం యువజన కాంగ్రెస్ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో స్టేట్ సెక్రటరీ జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ లు ఖలీల్, బాల గంగాధర్, కోటేష్, ఆదర్శ్,జిల్లా జనరల్ సెక్రటరీ లు కుక్కల మహేష్, బెల్లంకొండ శరత్ ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ శ్రావణ్, జిల్లా యువజనకాంగ్రెస్ నాయకులు బోడేపూడి రాజా, కొండూరి హృదయ్ కిరణ్,అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ లు అంబటి ఈశ్వర్, నితీష్ కుమార్ సన్నీ, ఖైసర్, ఫారుక్, జంగం రాజేష్, మండల అధ్యక్షులు జనప్రియ కుమార్,రామకృష్ణ,అలకుంట నరసింహారావు, రాకేష్,సతీష్, నిమ్మల నాగేశ్వరరావు, జిల్లా సోషల్ మీడియా కో-కో కోర్డినేటర్ పవన్ కుమార్ రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి తరుణ్, దినేష్, మల్లెలి గాంధీ తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
గురువారం, 30 జూలై, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు వేసుకోవాలి

- కేసముద్రం వ్యవసాయ అధికారుల పిలుపు



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జులై.29, తరంగాలు:**కేసముద్రం రైతు వేదిక యందు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ఐకెపి ఆధ్వర్యంలో కేసముద్రం రైతు వేదిక యందు ఎల్నినో ప్రభావం వలన ఈ వానకాలం 2026-27 సీజన్లో వాతావరణ శాఖ ఆదేశాల మేరకు వర్షపాతం తక్కువ నమోదు అయ్యే అవకాశం ఉన్నందున వరికి బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలని, పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న, ఉద్యానవన అధికారి శ్రీమతి శాంతి ప్రియ మరియు ఐకెపి ఎపిఎం కృష్ణమూర్తి, రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.అదేవిధంగా రాయితీపై తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలైన పెసర, కందులు, కూరగాయల విత్తనాలను రైతులకు సరఫరా చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కేసముద్రం రాజీవ్ లోచన్,ఉద్యాన శాఖ విస్తరణ అధికారి రమేష్ మరియు ఐకెపి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.ల

# ఆధ్యాత్మిక సేవకులను సన్మానించిన బీజేపీ ధార్మిక సెల్



**జఫర్‌గడ్ ప్రతినిధి, జులై 29 (తరంగాలు):**
బీజేపీ ధార్మిక సెల్ ఆధ్వర్యంలో జఫర్‌గడ్ మండలం ఉప్పుగల్లు గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా హిందూ ధర్మ పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి, సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న ప్రముఖులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప్పుగల్లు గ్రామంలో దేవాలయ నిర్మాణం కోసం భూమిని అందించిన గడ్డం కొమురయ్య గౌడ్, దేవాలయ పరిరక్షణతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం సేవలందిస్తున్న చిల్లర భగవంత్, హిందూ ధర్మ రక్షణతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న జొన్నల మహేశ్వర్లను బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ సమక్షంలో ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ ఈర్ల రాజు, జాయింట్ కన్వీనర్లు బుర్ర తిరుపతి గౌడ్, భాషిపాక సుధాకర్లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు గాదెపాక శ్వేత, జిల్లా నాయకులు గడ్డం రాజు గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నేరేళ్ల రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అబ్బురాబోయిన యాకస్వామి, సీనియర్ నాయకులు చిలువేరు రాజయ్య, డిష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలోని స్ట్రీట్ వెండర్స్కు తక్షణమే బ్యాంకు రుణాలు ఇవ్వాలి

- సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జులై.29, తరంగాలు:**బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ సెంటర్లో స్ట్రీట్ వెండర్స్ మండల అధ్యక్షులు వాంకుడోత్ అంజారి ఆధ్వర్యంలో సమావేశమైన సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు సీనియర్ నాయకులు చాగంటి కిషన్ పాల్గొని మాట్లాడుతూ కే సముద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్న స్ట్రీట్ వెండర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం మెప్మా ద్వారా తక్షణమే బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేయడమైనది.ఈ కార్యక్రమంలో చందు బోడ సూర్య అలిసరి శ్రీనివాస్ ఆంగోతు రాజు గుగులోతు విజయ వీరు బాలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ను అకస్మికంగా తనిఖీ చేసిన ఏసీపీ నరసయ్య





**జఫర్గడ్ ప్రతినిధి, జులై 29, (తరంగాలు ):**మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను బుధవారం వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ఏసిపి స్టేషన్ పనితీరు సమగ్రంగా పరిశీలిస్తూ పోలీస్ యంత్రాంగం ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు తనిఖీలో భాగంగా స్టేషన్ లోని రికార్డులు కేసుల నమోదు విధానం సిబ్బంది హాజరు వివరాలు ఆయుధాగార నిర్వాణ సీసీటీవీ పర్యవేక్షణ శుభ్రత ప్రమాణాలను ఏసీబీ క్షుణ్ణంగా పరిశీలించారు ముఖ్యంగా పెండింగ్ కేసుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని విచారణలో వేగం పెంచాలని సూచించారు ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా స్పందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ చట్ట పరిరక్షణలో ఎలాంటి రాజీ పడకూడదని సిబ్బందికి తో పలికారు శాంతి భద్రత ల పరిరక్షణే లక్ష్యంగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని నేర నియంత్రణకు గస్తీ మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఇసుక, మొరం వంటివి అక్రమంగా తరలించకుండా జాగ్రత్త పడాలి అన్నారు. సాంకేతిక వసతుల వినియోగాన్ని పెంచి ఆధారాల సేకరణతో కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రామారావు,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- కే. సారంగపాణి, రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యు

**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జులై.29, తరంగాలు:**కేసముద్రం పట్టణంలో తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఎఫ్ టీ యు రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కే. సారంగపాణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా హమాలీ కార్మికులు రోజురోజుకు ఉపాధి కోల్పోతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హమాలీ కార్మికుల జీవనాధారం పూర్తిగా రైతులు పండించే వ్యవసాయ ఉత్పత్తులపైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరగడం వల్ల గతంలో మూడు నుంచి నాలుగు నెలల పాటు కొనసాగే సీజనల్ ఉపాధి ప్రస్తుతం నెల రోజులకే పరిమితమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు, గోదాములు, మార్కెట్ యార్డుల్లో స్థానిక హమాలీ కార్మికులకు పని కల్పించాల్సిన చోట గోదాం లేబర్ కాంట్రాక్టర్లు ఇతర రాష్ట్రాల వలస కార్మికులను అధిక సంఖ్యలో నియమిస్తూ స్థానిక కార్మికులను ఉపాధికి దూరం చేస్తున్నారని



విమర్శించారు. కార్మికుల శ్రమదోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డులు, గోదాములు మరియు పరిశ్రమల్లో స్థానిక హమాలీ కార్మికులకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సమగ్ర హమాలీ కార్మికుల చట్టం తీసుకురావడంతో పాటు ప్రత్యేక హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి హమాలీ కార్మికుడికి ప్రభుత్వ గుర్తింపు కార్డు జారీ చేసి, ఆ కార్డు ద్వారా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు.అదేవిధంగా 50 సంవత్సరాలు పైబడిన హమాలీ కార్మికులకు నెలకు ?10,000 పెన్షన్ ఇవ్వాలని, ప్రతి హమాలీ కార్మికుడికి ప్రత్యేక గ్రూప్ ఇన్సూరెన్స్ మరియు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పరిశ్రమలు మరియు ప్రభుత్వ గోదాముల్లో పనిచేసే కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ తప్పనిసరిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఎఫ్ టీ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్, బి. వెంకటనారాయణ, కే. సైదులు, బి. మోహన్, పర్వత కోటేష్, యాసారపు వెంకన్న, పందిళ్లపల్లి వీరన్న , భూక్య రాము తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**యాదాద్రి భువనగిరి జిల్లా, జూలై 29 (తరంగాలు):** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, వెంకటాపురం మత్స్యగిరి కొండపై బుధవారం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.దేవాదాయ ధర్మదాయ శాఖ భువనగిరి డివిజన్ పరిశీలకులు ఎన్. నిఖిల్ పర్యవేక్షణలో తుమ్మల శ్రీనివాస్ ఆలయ నూతన పాలకవర్గ చైర్మన్‌గా, ఇతర సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని, రోడ్లు, భవనాలు సహా అవసరమైన అభివృద్ధి పనులను



చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. నూతన పాలకవర్గం సమిష్టిగా పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని, స్వామివారి సేవలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గ సభ్యులు తుమ్మల కరుణాకర్ రెడ్డి, దామెర అనంతాచారి, కంబాలపల్లి అండాలు, కొత్త జంగయ్య, ఆవుల చంద్రకళ, రాధారపు రమేష్, భట్టు నర్సింహ, మీసాల ముత్యాలు, కేశిరెడ్డి నరేందర్ రెడ్డి, కూర వెంకటేశం, ఎస్. నర్సింహ, బుర్కల కుమార్ గౌడ్, బోడిగె వెంకటేశం, ఎక్స్అఫీషియో సభ్యుడు ప్రతాపురం శ్రీనివాసాచార్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య, నాయకులు పాశం సత్తిరెడ్డి, వాకిటి అనంతరెడ్డి, పల్సం సతీష్, గరిసె రవి, జక్క జంగారెడ్డి, బాత రాజు నరసింహ, వేలిమినేటి సత్యనారాయణ, మండల పట్టణ అధ్యక్షుడు బత్తిని సహదేవ్, జానకి రాములు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, యువకులు, మహిళలు, భక్తులు, గ్రామస్తులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న హాస్టళ్లపై టీఎస్ఎస్ఏ ఆందోళన -- విద్యార్థులకు మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలి

- శిథిలావస్థలో ఉన్న హాస్టళ్లకు వెంటనే మరమ్మతులు చేయాలి -- విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి: తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్
- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం



**హైదరాబాద్ టౌన్ తరంగాలు న్యూస్ జూలై 29**
ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖలతో పాటు గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం వెంటనే పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మౌలిక సదుపాయాలు అందించాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కూరేళ్ల మహేశ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం డిమాండ్ చేశారు.వర్షాకాలం నేపథ్యంలో పలు జిల్లాల్లో శిథిలావస్థలో ఉన్న హాస్టళ్లను వారు సందర్శించి విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనేక కళాశాల హాస్టళ్లలో విద్యార్థులకు బెడ్లు లేక నేలపైనే నిద్రించాల్సిన పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థికి వెంటనే బెడ్లు, రగ్గులు, బెడ్‌షీట్లు, షూస్, చెప్పులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా అన్ని హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి, భద్రతతో కూడిన వసతి కల్పించాలని, శిథిలావస్థలో ఉన్న భవనాలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, విద్యార్థుల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖలు మరియు గురుకుల విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న వార్డెన్లు, ఉపాధ్యాయులు, కేర్‌టేకర్లు, వంటమనుషులు, అటెండర్లు తదితర అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సిబ్బంది కొరత కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఆగస్టు నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా హాస్టళ ్ల, గురుకులాలు, కళాశాలల్లో విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర అధ్యక్షులు కూరేళ్ల మహేశ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం తెలిపారు.

## మద్యం కేసులో కారుమూరికి చుక్కెదురు

- ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరించిన సుప్రీం

న్యూఢిల్లీ,జూలై29 ఏపీ మద్యం కుంభకోణం కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత కారు మూరి నాగేశ్వరరావుకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. నేరం జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని, ఈ కేసులో కస్టోడియల్ దర్యాప్తు అవసరమని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఏపీ మద్యం కుంభకోణంలో సుమారు రూ.350 కోట్ల ప్రజాధనం దారి మళ్లినట్లు ఆధారాలు ఉన్నాయని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని ధర్మాసనం తేల్చి చెప్పింది.ఈ కేసు దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి రావాల్సి ఉందని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితుడి విచారణ అవసరమని న్యాయస్థానం అభిప్రాయపడింది. కస్టోడియల్ దర్యాప్తు లేకుండా పూర్తిస్థాయిలో నిజాలను వెలికితీయడం కష్టమని పేర్కొంది. కారుమూరి నాగేశ్వరరావు తరఫు న్యాయవాదులు ముందస్తు బెయిల్ కోసం వాదనలు వినిపించినప్పటికీ, సుప్రీంకోర్టు వాటిని పరిగణనలోకి తీసుకోలేదు. దర్యాప్తు సంస్థలకు సహకరించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం సూచించింది.

## వాయుగుండం ప్రభావంతో వర్షాలు

- పలు జిల్లాల్లో జోరుగా వానలు

హైదరాబాద్,జూలై29 బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఉత్తర ఒడిశా, గంగానది పశ్చిమబెంగాల్ ప్రాంతాలపై కేంద్రీకృతమై పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో మూడ్రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. అటు నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్న నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో మెదక్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసినట్టు చెప్పారు. ములుగు జిల్లా ఏటూరునాగారంలో అత్యధికంగా 9.64 సెం.మీ, మెదక్ జిల్లా చేగుంటలో 8.11 సెం.మీ, మెదక్‌లో 7.68 సెం.మీ, శంకరంపేటలో 6.71 సెం.మీ, జయశంకర్‌భూపాలపల్లి జిల్లా పాలెంలలో 6.90 సెం.మీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 6.14 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైనట్టు వివరించారు. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని, గురు, శుక్రవారాల్లోనూ బలమైన గాలుల కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.ఎల్ నినో కారణంగా జూన్, జూలైలో -49 సెం.మీ లోటు వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ గణాంకాలు వెల్లడించాయి. నిరుడు ఇదే సమయానికి 33.3 సెం.మీ వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు.

## రైతులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- నెగిటివ్ స్టేట్‌మెంట్లతో రైతులను మరింత నష్టపెట్టొద్దు
- మంత్రి అచ్చెన్నాయుడు-

అమరావతి, జులై 29 : మిత్రపక్షంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా.. రాజకీయ నాయకుడిగా రైతుల శ్రేయస్సు కోరుకోవడం ప్రధాన లక్షణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతులకు మేలు చేసే సహేతుకమైన, నిర్మాణాత్మకమైన సలహాలను ఏ రాజకీయ పార్టీ నుంచి వచ్చినా ప్రభుత్వం తప్పకుండా స్వాగతిస్తుందని తెలిపారు. అయితే ప్రభుత్వం రైతుల సమస్యలపై సక్రమంగా స్పందిస్తూ, వారికి అండగా నిలుస్తున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టడం సరికాదని హితవు పలికారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు బొద్దుగొండ మార్గమే శాశ్వత రహదారిగా ఏర్పాటు చేయాలి

- విద్యార్థులు, తల్లిదండ్రుల సౌకర్యార్థం ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి -- న్యాయవాది నంజాల కళ్యాణ్..

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జూలై.29, తరంగాలు** :గుడూరు మండల పరిధిలోని బొద్దుగొండ--ఎర్రగుంట గ్రామాల శివారులో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు బొద్దుగొండ--పెద్దచెరువు--తొర్రిగుంట తండా మార్గం ద్వారా శాశ్వత అప్రోచ్ రహదారిని అభివృద్ధి చేయాలని న్యాయవాది నంజాల కళ్యాణ్ ప్రభుత్వాన్ని కోరారు.ప్రస్తుతం నిర్మాణ పనుల కోసం నక్కబండ--ఎర్రగుంట మార్గంలో తాత్కాలిక రహదారిని వినియోగిస్తున్నప్పటికీ, అది కేవలం నిర్మాణ పనులకు మాత్రమే అనుకూలమని తెలిపారు. భవిష్యత్తులో ఈ పాఠశాలలో సుమారు 3,000 నుండి 4,000 మంది విద్యార్థులు హాస్టల్ వసతులతో విద్యనభ్యసించనున్న నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు సందర్శకుల రాకపోకలకు శాశ్వత రహదారి అవసరమని పేర్కొన్నారు.నక్కబండ మార్గంతో పోలిస్తే బొద్దుగొండ--పెద్దచెరువు--తొర్రిగుంట తండా మార్గం తక్కువ దూరంలో ఉండటమే కాకుండా ఇప్పటికే అన్ని



రకాల ప్రజా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.బొద్దుగొండ నాలుగు గ్రామాలకు కేంద్రంగా అభివృద్ధి చెందిన ప్రాంతమని,తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు ప్రజల రాకపోకలు కొనసాగుతాయని వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఎక్స్‌ప్రెస్ బస్సులు ఇక్కడ హాల్టింగ్ చేయడంతో పాటు సుమారు 20 నుంచి 25 మంది ఆటో డ్రైవర్లు నిరంతరం రవాణా సేవలు అందిస్తున్నారని తెలిపారు. మహబూబాబాద్, గుడూరు తదితర ప్రాంతాల నుండి విద్యార్థులు, తల్లిదండ్రులు సులభంగా పాఠశాలకు చేరుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.అదేవిధంగా బొద్దుగొండలో కిరాణా దుకాణాలు, జనరల్ స్టోర్లు, రెండు మెడికల్ షాపులు, పలువురు ఆర్‌ఎంపీ వైద్యులు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో ఉండటం వల్ల అత్యవసర వైద్య సేవలు, మందులు, నిత్యావసర వస్తువులు వెంటనే లభించే అవకాశం ఉందన్నారు.దీనికి విరుద్ధంగా నక్కబండ--ఎర్రగుంట మార్గంలో ప్రజా రవాణా, వైద్య సేవలు, ఇతర మౌలిక సదుపాయాలు పరిమితంగా ఉన్నాయని పేర్కొన్నారు.అంతేకాకుండా పాఠశాల నిర్మాణానికి అవసరమైన విద్యుత్ లైన్ కూడా బొద్దుగొండ మార్గం పక్కనే వెళ్తుండటంతో భవిష్యత్తులో వీధి దీపాలు ఏర్పాటు చేయడం సులభమవుతుందని తెలిపారు.అందువల్ల విద్యార్థుల భద్రత, తల్లిదండ్రుల సౌకర్యం, ప్రజా రవాణా, వైద్య సేవలు, వాణిజ్య సదుపాయాలు మరియు భవిష్యత్ అవసరాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకొని బొద్దుగొండ--పెద్దచెరువు--తొర్రిగుంట తండా మార్గాన్ని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శాశ్వత అప్రోచ్ రహదారిగా అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని న్యాయవాది నంజాల కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు.

# జూలై 31 లోగా ఎన్యూమరేషన్ ఫారాలు బిఎల్ఓలకు అందజేయాలి,

- ఎస్ఐఆర్ సవరణ కార్యక్రమం డిజిటలైజేషన్, ప్రక్రియ పై రాజకీయ పార్టీ ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్,



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జులై. 29, తరంగాలు:** జిల్లాలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ సవరణ, డిజిటలైజేషన్ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో నిమగ్నమై బూతు లెవెల్ అధికారులు, బూతులు సూపర్వైజర్స్, జిల్లాస్థాయి ప్రత్యేక అధికారులు, పనిచేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఇప్పటికే గుర్తించబడిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు (బి ఎల్ ఏ), క్షేత్రస్థాయిలో సిబ్బందికి సహకారం అందించాలని, ప్రతీ ఓటర్ లో చైతన్యం కల్పించాలని, ప్రతి ఒక ఓటరు తాము నింపిన ఎన్యుమరేషన్ ఫారాలను తప్పనిసరిగా 31, జూలై నాటికి సంబంధిత బూతు లెవల్ అధికారులకు అందజేయాలనికలెక్టర్ కోరారు, అనంతరం ఆగస్టు మూడో తేదీ లోపు మీరు అందజేసిన ఫారాలను డిజిటలైజేషన్ చేయబడతాయని తెలిపారు, ఆలస్యం చేయకుండా త్వరగా మీ వద్ద ఉన్న ఫారాలను నింపి సంబంధిత డీఎల్ఓ లకు అందజేసి మీ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు,రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సమావేశం ఏర్పాటు చేశారు, ఫామ్ల డిజిటలైజేషన్ ప్రక్రియ బూతు లెవల్ లో కాకపోతే వెంటనే ఈ ప్రత్యేక కేంద్రాలలో సంప్రదించాలని, ఆయన సూచించారు, ఎస్ ఐ ఆర్ సవరణ,డిజిటలైజేషన్ ప్రక్రియ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా సమన్వయంతో కలిసి పనిచేసి తేదీ. జూలై 31 లోపు జిల్లా లక్ష్యంగా పూర్తి చేయాలని సూచించారు,ప్రతి ఓటరు తమకు అందిన ఎన్యూమరేషన్ ఫామ్ పూర్తిచేసి సంబంధిత బూతు లెవల్ అధికారికి గాని, కార్యాలయాల్లో గాని సబ్మిట్ చేయాల్సి ఉంటుందని, లేనిపక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని గుర్తించాలని ఆయన సూచించారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, ఆర్డీవోలు గణేష్, రాజేశ్వరి, రాజకీయ పార్టీ ప్రతినిధులు బిఆర్ఎస్ ఎం.వెంకన్న, కాంగ్రెస్ సురేష్ నాయుడు, బిజెపి శ్యాం సుందర్ శర్మ, టిడిపి పి. రామారావు, బీఎస్పీ విజయ్, రాజమౌళి సిపిఎం, తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ నూతన పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి జూలై 29 తరంగాలు**
వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ సమావేశంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పీఏసీఎస్ చైర్మన్‌గా గరిసె రవి కి మండల ప్రజలు గొప్ప బాధ్యతను అప్పగించారని తెలిపారు. ప్రజలు, రైతులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,పదవికి గౌరవం తీసుకొచ్చేలా నూతన పాలకవర్గం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.రైతుల సంక్షేమం,సహకార సంఘం అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పారదర్శకతతో, జవాబుదారీతనంతో సేవలందించాలని కోరారు.మండల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే తెలిపారు. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గత 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అనేక అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో చేపడుతూ, భువనగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యేగా వలిగొండ మండల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని,ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, విద్య, వ్యవసాయం,సంక్షేమ



రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా భావించేలా పనిచేస్తామని,కార్యకర్తల బలమే తమ బలమని స్పష్టం చేశారు.పీఏసీఎస్ చైర్మన్ గరిసె రవి మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే గారు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతుల సంక్షేమం,సహకార సంఘం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని పేర్కొన్నారు. రైతులకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందిస్తూ సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమానాయక్,గ్రామ సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి, ఉపసర్పంచ్ మల్ల మాధవి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని సహదేవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,మాజీ జడ్పీటీసీ శ్రీమతి పద్మ అనంతరెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, సంజీవరెడ్డి,నరసింహ, శంకర్, శివశాంత్ రెడ్డి, సతీష్,సత్యనారాయణ, వెంకన్న,సాయి,,సహకార సంఘ సభ్యులు, అధికారులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల సర్పంచులు, అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు

# నదీ జలాలపై కీలక చర్చ



- ఢిల్లీలో తెలంగాణ--కర్ణాటక నేతల భేటీ
- కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌తో సమావేశం
- తుంగభద్ర, కృష్ణా జలాలపై సమాలోచనలు
- అంతర్రాష్ట్ర జల సమస్యల పరిష్కారంపై దృష్టి

న్యూఢిల్లీ, జూలై 29 : అంతర్రాష్ట్ర నదీ జలాల అంశాలపై తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య కీలక చర్చలు జరిగాయి. ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశమై ఇరు రాష్ట్రాలకు సంబంధించిన జల అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా తుంగభద్ర, కృష్ణా నదీ జలాల వినియోగం, అంతర్రాష్ట్ర జలాల పంపిణీ, ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై చర్చ జరిగింది. జల వనరుల వినియోగంలో పరస్పర సహకారం, సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని నేతలు ప్రస్తావించారు.

నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన నీటి లభ్యత, భవిష్యత్ కార్యాచరణ, నదీ జలాల సమర్థ వినియోగంపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. ఇరు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పరస్పర అవగాహనతో నిర్ణయాలు తీసుకోవాలని చర్చించారు. రైతుల సాగునీటి అవసరాలు, తాగునీటి భద్రత, జల వనరుల పరిరక్షణ వంటి అంశాలపై కూడా సమావేశంలో సమగ్రంగా చర్చించారు. అంతర్రాష్ట్ర జలాల అంశాల్లో సహకార స్ఫూర్తితో ముందుకు సాగాలని ఇరు రాష్ట్రాల నేతలు అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశం తెలంగాణ--కర్ణాటక రాష్ట్రాల మధ్య జల సంబంధిత అంశాలపై సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలకంగా మారనుంది. తుంగభద్ర, కృష్ణా నదీ జలాల అంశాల్లో పరస్పర సహకారంతో ముందుకు సాగేందుకు ఇరు రాష్ట్రాలు సిద్ధంగా ఉన్నట్లు సమావేశంలో స్పష్టమైంది.

# పులుల సంరక్షణకు సమిష్టి బాధ్యత



- అంతర్జాతీయ పులుల దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ పిలుపు
- పులుల పరిరక్షణే ప్రకృతి పరిరక్షణ అన్న మంత్రి
- తెలంగాణలో పులుల సంఖ్య పెంపునకు చర్యలు
- విశిష్ట సేవలందించిన అటవీ సిబ్బందికి సత్కారం

హైదరాబాద్, జూలై 29 పులుల సంరక్షణ పట్ల సమాజంలోని ప్రతి వర్గం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ భూమి కేవలం మనుషుల నివాసం మాత్రమే కాదని, సమస్త జీవరాశుల ఉమ్మడి ఆవాసమని గుర్తించి ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా దూలపల్లిలోని తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పులుల ఫోటో ప్రదర్శనను పరిశీలించి, పులుల సంరక్షణపై రూపొందించిన లఘు చిత్రాన్ని వీక్షించారు. సభలో మాట్లాడిన మంత్రి, ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. పులుల సంరక్షణపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంపొందించేందుకు 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. పులి అడవుల ఆరోగ్యానికి ప్రతీక అని, పులులను కాపాడడం అంటే అడవులు, జీవవైవిధ్యం, పర్యావరణం, భావితరాల భవిష్యత్తును కాపాడినట్లేనని పేర్కొన్నారు. వేట, అడవుల నరికివేత, అక్రమ రవాణా కారణంగా పులుల సంఖ్య ఒక దశలో తీవ్రంగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

పులుల పరిరక్షణ కోసం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1973లో ప్రాజెక్ట్ టైగర్‌ను ప్రారంభించడం ద్వారా దేశంలో పులుల సంరక్షణకు బలమైన పునాది పడిందని మంత్రి తెలిపారు. ఈ చర్యల ఫలితంగానే ప్రస్తుతం ప్రపంచంలోని మొత్తం పులుల్లో సుమారు 75 శాతం భారతదేశంలోనే ఉన్నాయని చెప్పారు. దేశవ్యాప్తంగా 58 పులుల అభయారణ్యాలు విజయవంతంగా పనిచేస్తున్నాయని, ప్రపంచవ్యాప్తంగా పులుల సంరక్షణలో భారత్ అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా పులుల సంరక్షణలో ప్రత్యేక గుర్తింపు పొందిందని మంత్రి వెల్లడించారు. అమ్రాబాద్, కవ్వాల్ పులుల అభయారణ్యాలు దేశంలోనే ప్రముఖమైనవిగా గుర్తింపు పొందాయని చెప్పారు. అమ్రాబాద్‌లో నీటి వనరుల అభివృద్ధి, ఆవాసాల మెరుగుదల, ఆధునిక రక్షణ చర్యల కారణంగా పులుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. కవ్వాల్ పులుల అభయారణ్యంలో పులుల పునరావాస కార్యక్రమాన్ని చేపట్టి, మహారాష్ట్రలోని తడోబా అభయారణ్యంతో అనుసంధానం చేయడం ద్వారా సహజ సంచారానికి అనుకూల పరిస్థితులు కల్పించినట్లు వివరించారు.

ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు అటవీ శాఖ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అడవులను కాపాడడం, వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు చెందిన శిక్షణార్థులను ఉద్దేశించి అటవీ సంపద పరిరక్షణలో నిబద్ధత, నిజాయితీ, సేవాభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణలో విశేష సేవలందించిన అటవీ శాఖ ఉద్యోగులకు మంత్రి ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు కూడా ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అటవీదళాల ప్రధాన సంరక్షణాధికారి వినయ్ కుమార్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కొండగట్టులో గిరిప్రదక్షిణ



- గురు వ్యాస పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం
- మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి గిరిప్రదక్షిణ
- స్వామివారికి ప్రత్యేక పూజలు
- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించిన జిల్లా యంత్రాంగం

జగిత్యాల, జూలై 29 గురు వ్యాస పౌర్ణమి సందర్భంగా జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో నిర్వహించిన గిరిప్రదక్షిణ భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ భక్తులతో కలిసి గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచే వర్షం కురుస్తున్నప్పటికీ భారీ సంఖ్యలో భక్తులు ఉత్సాహంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు కూడా భక్తులతో కలిసి నడుస్తూ గిరిప్రదక్షిణ పూర్తి చేశారు. అనంతరం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాలు, శాంతి, సుభిక్షం కోసం ప్రార్థనలు చేశారు.

గిరిప్రదక్షిణ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లను పటిష్ఠంగా అమలు చేసింది. వర్ష పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గిరిప్రదక్షిణకు విచ్చేసిన ప్రతి భక్తికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని తెలిపారు. వర్షం కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నామని, భక్తులు సురక్షితంగా దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

దేవస్థానం పరిసరాల్లో పోలీసులు, వైద్య సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, ఇతర శాఖల అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతో పాటు అవసరమైన మార్గదర్శకాలు అందించారు. వర్షం ఉన్నప్పటికీ ఎలాంటి అంతరాయం లేకుండా కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయి. గురు వ్యాస పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన గిరిప్రదక్షిణకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ముగిసింది. భక్తులకు అన్ని విధాలా సహకరించిన అధికారులు, సిబ్బందికి ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## బాల్యమిత్రుడి మరణం బాధాకరం

- మిత్రుడు లేని లోటు ఆ కుటుంబానికి తీర్చలేనిది
- బాల్యమిత్రుడి కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేసిన పదవ తరగతి స్నేహితులు



వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 29,తరంగాలు : బాల్యంలో కలిసి చదువుకుని, జీవితంలో ఎన్నో మధుర జ్ఞాపకాలు పంచుకున్న మిత్రుడి అకాల మరణం తమను తీవ్రంగా కలచివేసిందని పదవ తరగతి స్నేహితులు భావోద్వేగం వ్యక్తం చేశారు. మిత్రుడు లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పొన్నం రాములు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 1998-99 బ్యాచ్ ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం జరిగిన మిత్రుని దశదిన కార్యక్రమానికి హాజరై రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మానవత్వానికి నిదర్శనంగా, స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో పదవ తరగతి స్నేహితులంతా కలిసి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ రూపాయలను మిత్రుని కూతురు పొన్నం ఆద్య పేరు మీద బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

కష్టకాలంలో మిత్రుడి కుటుం బానికి తోడుగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఈ ఆర్థిక సహాయాన్ని అందించిన పదవ తరగతి స్నేహితులందరికీ కృతజతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమన్ ,రవి, శ్రీనాథ్, హరిలాల్, అశోక్, సుధీర్, దేవేందర్, సతీష్, మల్లేష్, శ్రీనివాస్, సంతోష్, విజయ్, కుమారస్వామి, కిషన్, రాము, తదితర మిత్రులు పాల్గొన్నారు

## ఐనవోలు నూతన ఎస్సైగా కొంక అశోక్ బాధ్యతలు స్వీకరణ



ఐనవోలు, జూన్ 29,తరంగాలు : ఐనవోలు పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ గా కొంక అశోక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై కొంక అశోక్ మాట్లాడుతూ, చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన పోలీసింగ్‌ను అందిస్తామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. పోలీసు--ప్రజల సమన్వయంతోనే సమాజంలో శాంతి భద్రతలు బలోపేతం అవుతాయని ఎస్సై పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి బీజేపీ భరోసా



వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 29,తరంగాలు : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మైదం సంతోష్ (38) అనే యువకుడు ఇటీవల గుండె పోటు తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు అడుప రాజు ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణ 50 కిలోల బియ్యం,అడుప రాజు 25 కేజీ బియ్యం అందజేశారు. అదేవిధంగా వారి కుటుంబానికి వ్యాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల నెలా బియ్యం అందించే విధంగా మరియు పిల్లల చదువుకోసం సహాయం అందజేస్తామని డాక్టర్ వన్నాల వెంకటరమణ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ మాజీ ఉపాధ్యక్షుడు నాంపెల్లి యాకయ్య,మాజీ మండల ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి కృష్ణమూర్తి,కన్నెబోయిన దుర్గయ్య,మూల రాము, సుంకరి బాబు,సట్ల అనిల్,ఎలిశాల రాకేష్,పాల వెంకటేశం,వేల్పుల కార్తీక్,మల్లెపాక రాకేష్,తాండ్ర హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి బయలుదేరిన బిజెపి నాయకులు

### జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు



వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 29,తరంగాలు : వరంగల్ జిల్లా బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి వర్ధన్నపేట మండలం నుంచి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరారు. వరంగల్ లో నిర్వహిస్తున్న విజయ సంకల్ప సమ్మేళనానికి బయలుదేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తల వాహనాన్ని బీజేపీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు అడుప రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అడుప రాజు మాట్లాడుతూ, విజయ సంకల్ప సమ్మేళనం పార్టీ శ్రేణులకు మరింత ఉత్సాహాన్ని నింపుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని సూచించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీ శ్రేణులు నినాదాల మధ్య విజయ సంకల్ప సమ్మేళనానికి భారీ సంఖ్యలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులుకొండేటి సత్యం,మైస రాము, మల్లెపాక అనిల్,దేవేందర్ రావు, తేజ నాయక్, సోమిరెడ్డి, నరేందర్,మల్లెపాక రాకేష్,తాండ్ర హరీష్, సుమన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
గురువారం, 30 జూలై, 2026


## ప్రాణాల మీద “పంచాయతీ పాలన”



వర్ధన్నపేట ప్రతినిధి, జులై 29,తరంగాలు : గ్రామ ప్రజలకు సేవలు అందించాల్సిన గ్రామపంచాయతీ కార్యాలయమే నేడు ప్రాణాంతక భవనంగా మారింది. వర్ధన్నపేట మండలం దివిటిపెల్లి గ్రామపంచాయతీ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాత భవనం పైకప్పు స్లాబ్ పలుచోట్ల పగుళ్లు ఏర్పడి పెచ్చులూడుతుండగా, కిటికీలు, తలుపులు చెదలు పట్టి శిథిలమయ్యాయి. దీంతో ఎప్పుడు ఏ భాగం కూలిపోతుందోనన్న భయంతో ఉద్యోగులు విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రతిరోజూ జనన, మరణ ధ్రువపత్రాలు, పన్నులు, సంక్షేమ పథకాల దరఖాస్తులు తదితర పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని భయభ్రాంతులతో కార్యాలయంలోకి అడుగుపెడుతున్నారు. వర్షాకాలంలో పైకప్పు నుంచి నీరు కారడంతో భవనం మరింత బలహీనపడిందని స్థానికులు చెబుతున్నారు.ప్రభుత్వ కార్యాలయం అంటే ప్రజలకు భరోసా కల్పించే స్థలం కావాలి. కానీ ఇక్కడ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద హెచ్చరికలు స్పష్టంగా కనిపిస్తున్నా అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు.గ్రామస్థులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెంటనే స్పందించి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ భవనాన్ని వెంటనే సాంకేతికంగా పరిశీలించి, అవసరమైతే తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.కొత్త గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని గ్రామస్థులు అంటున్నారు . ప్రమాదం జరిగాక పరామర్శలు కాదు... ముందస్తుగా ప్రాణాలు కాపాడే చర్యలు తీసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, మంత్రి సీతక్క కు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సట్ల యాదగిరి గౌడ్‌కు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఘన నివాళి





వర్ధన్నపేట ప్రతినిధి , జూలై 29, తరంగాలు :

వర్ధన్నపేట నియోజకవర్గం, వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సట్ల యాదగిరి గౌడ్ గుండెపోటుతో మృతి చెందారు. సుమారు 20 సంవత్సరాల పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సేవలందించిన ఆయన మృతి పట్ల వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.యాదగిరి గౌడ్ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఇల్లంద గ్రామానికి చేరుకుని ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పాలకుర్తి సారంగపాణి, ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కౌడగని రాజేష్ ఖన్నా, మైనార్టీ రాష్ట్ర నాయకుడు ఎం.డి. చోటే బాయ్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు ఈగ దామోదర్, ఇల్లంద గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్ర ప్రసాద్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని యాదగిరి గౌడ్‌కు నివాళులర్పించారు.

## సీబీఎస్ఈ ఖో- ఖో పోటీల్లో ఏకశిల కు ప్రథమస్థానం

- తెలంగాణ నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన ఏకైక జట్టు
- క్రీడా పోటీలో సత్తా చాటిన బాలికలు




ఐనవోలు, జులై 29,తరంగాలు : తెలంగాణ, ఆంధ్ర సీబీఎస్ఈ క్లస్టర్--7 ఖో-ఖో ఛాంపియన్‌షిప్ బాలికల విభాగంలో ఐనవోలు మండలం పున్నేలుకు చెందిన ఏకశిల హై స్కూల్ బాలికల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా విజేతలను ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి షీల్డు లు అందించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చూపేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. అందుకు అనుగుణంగానే ఎప్పటికప్పుడూ ఉన్నత స్థాయి వసతులను కల్పిస్తున్నామన్నారు. ఈ విజయంతో జట్టు జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు అర్హత సాధించి పాఠశాలకు ఎనలేని గౌరవాన్ని తీసుకువచ్చిందన్నారు. విద్యార్థులు పోటీల్లో గెలుపొందేలా కృషి చేసిన పాఠశాల వ్యాయామ ఉపాద్యాయులను చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ ఎం.డి. బాబా,వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ , వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. నర్సయ్య, నరేష్, రవీందర్, రజినీకర్, సుభాష్, రాజేష్, రజిత, రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల భోజనంలో కొత్త ప్రతిపాదన

- మధ్యాహ్న భోజనంలో చికెన్ బిర్యానీ
- విద్యార్థులకు పౌష్టికాహారమే లక్ష్యం
- 40 లక్షల మందికి ప్రయోజనం
- పరిశీలనలో ఉన్న ప్రభుత్వ ప్రతిపాదన




చెన్నై, జూలై 29 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరింత పౌష్టికాహారం అందించడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని ఆకర్షణీయంగా మార్చేందుకు తమిళనాడు ప్రభుత్వం కీలక ప్రతిపాదనను పరిశీలిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వారానికి ఒకసారి చికెన్ బిర్యానీ అందించే అవకాశంపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ ప్రతిపాదనకు ఆమోదం లభిస్తే దేశంలోనే అత్యంత పురాతనమైన మధ్యాహ్న భోజన పథకంలో ఇది ఒక ముఖ్యమైన మార్పుగా నిలవనుంది. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న సామాజిక సంక్షేమ, మహిళా సాధికారత శాఖతో చర్చలు జరిపిన అనంతరం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రభుత్వ పాఠశాలల్లో హాజరును పెంచడం, పౌష్టికాహార లోపాలను తగ్గించడం ఈ ప్రతిపాదన వెనుక ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు.వారానికి ఒకసారి ప్రోటీన్ అధికంగా ఉండే చికెన్ బిర్యానీని అందించడం వల్ల విద్యార్థుల పోషకాహార స్థాయి మెరుగుపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే పాఠశాలల్లో అందించే భోజనం నాణ్యతను పెంచేందుకు చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా విద్యార్థులకు సరఫరా చేసే బియ్యం నాణ్యతను మరింత మెరుగుపరిచే అంశంపైనా ప్రభుత్వం దృష్టి సారించినట్లు సమాచారం. ప్రస్తుతం తమిళనాడులో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న సుమారు 40 లక్షల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు సుమారు 32 లక్షల మంది విద్యార్థులకు ప్రతి రోజు అల్పాహారం అందుతోంది. ఈ రెండు పథకాలు రాష్ట్రంలో విద్యార్థుల పోషకాహారానికి కీలకంగా మారాయి.

ఈ పథకాలను పదకొండో, పన్నెండో తరగతుల విద్యార్థులకు కూడా విస్తరించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. దీనివల్ల మరో 8 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకు కూడా పౌష్టికాహారం అందించడం ద్వారా వారి హాజరు శాతం పెరగడంతో పాటు చదువు మధ్యలో మానివేసే వారి సంఖ్య తగ్గుతుందని విద్యా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే వారానికి ఒకసారి చికెన్ బిర్యానీ అందించే ప్రతిపాదనపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. సంబంధిత శాఖలతో సంప్రదింపులు, ఆర్థిక భారం, అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం ప్రకటించనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పోషకాహార పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

## శాకంభరీ శోభతో భద్రకాళీ ఆలయం

### భక్తజన సందోహంతో కిటకిటలాడిన దేవస్థానం



హనుమకొండ ప్రతినిధి , జూలై 30, తరంగాలు : హనుమకొండలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో గత 15 రోజులుగా అత్యంత వైభవంగా కొనసాగిన దీక్షాపూర్వక శాకంభరీ నవరాత్రి మహోత్సవాలు గురువారం ఆషాఢ పౌర్ణమి సందర్భంగా ఘనంగా ముగిశాయి. చివరి రోజు అమ్మవారిని శాకంభరీ దేవిగా సుమారు 4,000 కిలోల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం 3 గంటలకు ప్రారంభమైన శాకంభరీ అలంకరణ ఉదయం 9:30 గంటల వరకు కొనసాగగా, అనంతరం ప్రత్యేక పూజల తర్వాత ఉదయం 10 గంటలకు భక్తులకు దర్శనం కల్పించారు.ఆలయ ద్వారాలు తెరుచుకోగానే వేలాదిమంది భక్తులు ఉత్సాహంగా అమ్మవారిని దర్శించుకుని పులకించిపోయారు. దేవస్థానం ప్రాంగణమంతా “భద్రకాళీ శరణం మమ”, “శాకంభరీ శరణం మమ” అనే నామస్మరణలతో మారుమ్రోగింది.

నిన్న సాయంత్రం నుంచే భక్తులు కూరగాయలు, పండ్లను ఆలయానికి తీసుకువచ్చి అర్చకుల సూచనల మేరకు దండలుగా తయారు చేసి సమర్పించారు. రాత్రంతా కురిసిన వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.శాకంభరీ దేవి మహిమను మూర్తి రహస్యంలోని 12వ నుంచి 17వ శ్లోకాల వరకు విశదీకరించినట్లు పండితులు తెలిపారు. కూరగాయలు, పండ్లు, ధాన్యాలతో అలంకరించబడిన శాకంభరీ దేవిని భక్తితో ఆరాధిస్తే అన్నపానాదులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం సిద్ధిస్తాయని శాస్త్రోక్త విశ్వాసం.

ఈ శాకంభరీ అలంకరణ హనుమకొండ టీచర్స్ కాలనీకి చెందిన ప్రముఖ పవర్ ఇన్‌స్టాలేషన్స్ కాంట్రాక్టర్ డా. మండువ శేషగిరిరావు--రేణుక దంపతులు, హైదరాబాద్‌కు చెందిన ఈమని హరికృష్ణ--స్మిత దంపతుల సౌజన్యంతో జరిగింది.

భక్తుల సౌకర్యార్థం పోలీసు శాఖ, ఎన్‌సీసీ వాలంటీర్లు, శ్రీ లక్ష్మీవెంకటేశ్వర మరియు లక్ష్మీ శ్రీనివాస సేవా సమితి సభ్యులు క్యూలైన్లలో సేవలందించారు. భద్రకాశ సేవా సమితి కన్వీనర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు ప్రసాదం పంపిణీ చేయగా, మార్వాడీ మిత్ర మండలి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహించారు. అనంతరం శాకంభరీ నవరాత్రుల పూర్ణాహుతి కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శాకంభరీ నవరాత్రి ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పోలీసు శాఖ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, సేవా సంస్థలు మరియు భక్తులందరికీ ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





## అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన ఎర్రబెల్లికి ఘన స్వాగతం

### శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆత్మీయంగా ఆహ్వానించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, జూలై 29, తరంగాలు : అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి చేరుకున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి దయాకర్ రావును ఆత్మీయంగా అభినందించారు.అమెరికాలోని పలు నగరాల్లో ప్రవాస తెలంగాణవాసులతో సమావేశమైన దయాకర్ రావు, తెలంగాణ అభివృద్ధి, రాష్ట్ర భవిష్యత్తు, బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించిన అనంతరం స్వదేశానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు.

